# శివకవుల కాలపు సాహిత్యం

1. తెలుగు సాహిత్య చరిత్రలో 12వ శతాబ్దికి ఏమని పేరు?

జ. శివకవి యుగం (లేదా) శివకవుల యుగం

2. శివకవులు ఎంతమంది? వారి పేర్లు?

జ. 3 1. నన్నెచోడుడు 2. పండితారాధ్యుడు 3. పాల్కురికి సోమన

3. తెలుగు సాహిత్యంలో మొట్టమొదటి శివకవి, రాజకవి ?

జ. నన్నెచోడుడు

4. నన్నెచోడుడి బిరుదులు?

జ. టెంకనాదిత్యుడు, కవిరాజ శిఖామణి

5. జానుతెనుగు, వస్తుకవిత అనే పదాలను వాడిన తొలి తెలుగుకవి?

జ. నన్నెచోడుడు

6. జాను తెనుగు అంటే?

జ. స్పష్టమైన, అందమైన తెలుగు అని అర్థం

7. నన్నెచోడుడు రచించిన కావ్యం పేరు? ఆశ్వాసాలు?

జ. కుమార సంభవం- 12 ఆశ్వాసాలు

8. కుమార సంభవాన్ని నన్నెచోడుడు ఎవరికి అంకితం ఇచ్చాడు?

జ. తన గురువైన జంగమ మల్లికార్జునుడికి

9. కుమార సంభవంలో నాయికా నాయకులు?

జ. పార్వతీ పరమేశ్వరులు

10. కుమార సంభవంలో ప్రధాన రసం?

జ. శృంగార రసం

11. కావ్యాన్ని అంకితమిచ్చే సంప్రదాయానికి ఆద్యుడైన తెలుగు కవి?

జ. నన్నెచోడుడు

12. ''మార్గకుమార్గం దేశీయ మార్గం'' అన్న కవి?

జ. నన్నెచోడుడు

13. కావ్యంలో ముద్రాలంకారాన్ని వాడిన తొలి తెలుగు కవి?

జ. నన్నె చోడుడు

14. 'కుమార సంభవ విమర్శనం' అనే గ్రంథ కర్త?

జ. శ్రీపాద లక్ష్మీపతి శాస్త్రి

15. వీర శైవాన్ని విస్తృతంగా ప్రచారం చేసిన ప్రథమాంధ్ర కవి?

జ. పండితారాధ్యుడు

16. పండితారాధ్యుని పూర్తి పేరు ?

జ. మల్లికార్జున పండితారాధ్యుడు

17. వీర శైవంలో ఆరాధ్య సంప్రదాయాన్ని స్థాపించింది?

జ. పండితారాధ్యుడు

18. పండితారాధ్యుడు రాసిన గ్రంథం?

జ. శివతత్త్వ సారం

19. శివతత్త్వ సారం తొలి శతకంగా పరిగణించక పోవడానికి కారణం?

జ. ఈ గ్రంథంలో మకుట నియమం లేకపోవడం

20. శివా! అజా! రుద్రా! అనే రకరకాల మకుటాలున్న గ్రంథం?

జ. శివతత్త్వ సారం

21. కొమర్రాజు లక్ష్మణరావు ఏ గ్రంథాన్ని తొలి శతకంగా పేర్కొన్నాడు?

జ. శివతత్త్వ సారం

22. శివకవుల్లో మూడో వాడు?

జ. పాల్కురికి సోమనాథుడు

23. పాల్కురికి సోమనాథుని కాలం?

జ. క్రీ.శ. 1160–1230

24. పాల్కురికి సోమనాథుని ప్రథమ కృతి?

జ. అనుభవ సారం

25. పాల్కురికి సోమన చివరి కృతి?

జ. పండితారాధ్య చరిత్ర

26. అనుభవసారం కృతి భర్త?

జ. పాల్కురికి సోమనాథుని మిత్రుడైన గొడగి త్రిపురారి

27. తెలుగు సాహిత్యంలో ద్విపద పద్యానికి ఆద్యుడు?

జ. పాల్కురికి సోమనాథుడు

28. తెలుగులో మొట్టమొదటి ద్విపద కావ్యం?

జ. బసవ పురాణం

29. ప్రథమాంధ్ర వీరశైవ పురాణం?

జ. బసవ పురాణం

30. ప్రథమాంధ్ర దేశి పురాణం?

జ. బసవ పురాణం

31. తెలుగులో మొదటి స్వతంత్ర పురాణం?

జ. బసవ పురాణం

32. బసవ పురాణంలోని ఆశ్వాసాలు?

జ. 7 ఆశ్వాసాలు

33. బసవపురాణం కథా శ్రోత ?

జ. గొబ్బూరి సంగనామాత్యుడు

34. బసవ పురాణంలో ఉన్న కథలు?

జ. బెజ్జ మహాదేవికథ, గోడగూచికథ, కన్నప్పకథ, మడియాలు మాచమ్మకథ

35. తెలుగు నుంచి సంస్కృతంలోకి అనువదించిన తొలి గ్రంథం?

జ. బసవ పురాణం

36. బసవ పురాణంలో నాయకుడు?

జ. బసవేశ్వరుడు

37. బసవేశ్వరుడు ఎవరి అవతారమని వీరశైవుల విశ్వాసం?

జ. నందీశ్వరుడు

38. పరిపూర్ణమైన శతక లక్షణాలు ఉన్న ప్రథమాంధ్ర శతక కర్త ?

జ. పాల్కురికి సోమనాథుడు

39. సంఖ్యా, మకుట నియమాలు ఉన్న ప్రథమాంధ్ర శతకం?

జ. వృషాధిప శతకం

40. వృషాధిప శతకంలోని వృత్తాల పేర్లు?

జ. చంపక మాల, ఉత్పల మాల

41. వృషాధిప శతకంలోని మకుటం?

జ. బసవా! బసవా! బసవా! వృషాధిపా

42. చతుర్వేద సారాన్ని రచించిందెవరు?

జ. పాల్కురికి సోమనాథుడు

43. చతుర్వేద సారానికి మరో పేరు ?

జ. బసవ లింగ శతకం

44. చతుర్వేద సారంలో ఉన్న మకుటం?

జ. బసవ లింగ

45. చతుర్వేద సారంలో మొత్తం పద్యాలు?

జ. 357

46. కేవలం సీసపద్యాలతోనే ఆరంభమై, వాటితోనే ముగిసిన తొలి కావ్యం?

జ. చెన్నమల్లు సీసాలు

47. చెన్నమల్లు సీసాలు ఎన్ని ?

జ. 32

48. పాల్కురికి ఆరాధ్య దైవం శ్రీశైల మల్లికార్జునస్వామి గురించి ఏ రచనలో ఉంది?

జ. చెన్నమల్లు సీసంలో

49. సోమనాథుడు పండితారాధ్య చరిత్రను ఏ ఛందస్సులో రాశాడు?

జ. ద్విపద

50. సోమనాథుని పండితారాధ్య చరిత్రను పద్య కావ్యంగా రచించిన కవి?

జ. శ్రీనాథుడు

51. తెలుగు జాతి తొలి విజ్ఞాన సర్వస్వంగా కీర్తిపొందిన కావ్యం?

జ. పండితారాధ్య చరిత్ర

52. పండితారాధ్యచరిత్రలో ఎన్ని ప్రకరణలున్నాయి?

జ. 5 ప్రకరణలు

53. దీక్షా, పురాతన, వాద, మహిమ, పర్వత ప్రకరణాలు ఉన్న గ్రంథం?

జ. పండితారాధ్య చరిత్ర

54. సోమనాథుడు రచించిన మొత్తం కృతులు?

జ. 30

55. సంస్కృతాంధ్ర కన్నడ భాషల్లో రచనలు చేసిన ప్రథమాంధ్రకవి ?

జ. పాల్కురికి సోమనాథుడు

56. మాత్రాగణ బద్ధాలైన సోమనాథుని రచనలు?

జ. గద్యలు

57. తెలుగులో లభించిన మొట్టమొదటి రగడ ?

జ. బసవ రగడ

58. 'బసవ రగడ' రచించిందెవరు?

జ. పాల్కురికి సోమనాథుడు

59. అన్యసాహిత్యాల నుంచి ఎరువు తెచ్చుకున్న ప్రక్రియ ?

జ. ఉదాహరణం ప్రక్రియ

60. 'ఉదాహరణం' ఏ కవితా శాఖకు చెందింది?

జ. మధుర

61. తెలుగు నుంచి సంస్కృతంలోకి వెళ్ళిన సాహిత్య ప్రక్రియ?

జ. ఉదాహరణం

62. ఉదాహరణ ప్రక్రియకు ఆద్యుడు?

జ. పాల్కురికి సోమనాథుడు

63. తెలుగులో మొట్టమొదటి ఉదాహరణ కావ్యం? ఎవరు రాశారు?

జ. బసవోదాహరణం రచించింది – సోమనాథుడు

64. ఉదాహరణ కావ్యం ఎన్ని పద్యాల వరకు ఉండొచ్చు

జ. 15 నుంచి 26

65. ఎనిమిది విభక్తులతో, ఎనిమిది వృత్తాలు, ఎనిమిది కళికలు, ఎనిమిది ఉత్కళికలు, చివర సార్వ విభక్తిక పద్యం ఉన్న ప్రక్రియ ?

జ. ఉదాహరణం

66. ఉత్కళికలో ఎన్ని పాదాలుంటాయి?

జ. 8 పాదాలు

67. ఉత్కళికలో సగాన్ని ఏమంటారు?

జ. అర్ధ కళిక

68. 'అల్పాక్షరాల ననల్పార్థ రచన' తన కవితాగుణంగా పేర్కొన్నదెవరు?

జ. పాల్కురికి సోమనాథుడు

69. 'ఐహికా ముష్మిక ద్విపద హేతువగుట ద్విపద నాబరగు' అన్నదెవరు?

జ. పాల్కురికి సోమనాథుడు

70. 'ఉరుతర గద్య పద్యోక్తుల కంటే సరసమైన జాను తెలుంగు' అన్నదెవరు?

జ. పాల్కురికి సోమనాథుడు

71. పండితత్రయమని ఏ ముగ్గురిని అంటారు?

జ. 1. శ్రీపతి పండితుడు 2. మల్లికార్జున పండితుడు 3. మంచన పండితుడు

72. శతక కవిత్రయం ఎవరు?

జ. 1. మల్లికార్జున పండితుడు 2. పాల్కురికి సోమన 3. యథావాక్కుల అన్నమయ్య

73. 'సర్వేశ్వర శతకం' రచించిన కవి?

జ. యథావాక్కుల అన్నమయ్య

74. 'బాల్యోపచారాలు' బసవ పురాణంలోని ఏ ఆశ్వాసం నుంచి తీసుకున్నారు ?

జ. తృతీయ ఆశ్వాసం

75. పరమేశ్వరునికి ఉపచారాలు చేసిందెవరు ?

జ. బెజ్జ మహాదేవి

76. అభ్యంగన స్నానం అంటే ?

జ. తలారా స్నానం చేయడం

77. కంఠ స్నానం అంటే ?

జ. తల తప్ప మిగిలిన అవయవాలు తడపుతూ చేసే స్నానం

78. జబ్బు చేసినపుడు, శరీరంలో శక్తి లేనపుడు చేసే స్నానం ?

జ. భస్మ స్నానం

79. పంచోపచారాల్లో మొదటి ఉపచారం ?

జ. స్నానం

80.పంచోపచారాల్లో చివరి ఉపచారం ?

జ. సమస్కారం

81.షోడశోపచారాలు ఎన్ని రకాలు ?

జ. 16 రకాలు

82. ఈ కింది పదాలకు అర్థాలు ?

జ. తూపొడిచి = ఉమిసి మడది = స్త్రీ

83.పాల్కురికి సోమనాథుని తల్లిదండ్రులెవరు ?

జ. తల్లి – శ్రియాదేవి, తండ్రి – విష్ణురామి దేవుడు

84. పాల్కురికి సోమన దీక్ష గురువు?

జ. గురులింగమూర్తి

85. పాల్కురికి సోమనాథుని కవితా గురువు ?

జ. కరస్థలి విశ్వనాథయ్య